# V1 తెలుగు పత్రిక



## విలేకర్లు కావలెను

వివరాలకు

98344 85832 సంప్రదించండి



తెలంగాణ సంపుటి :01 తేది : సోమవారం 11 మార్చి 2024




### రాత్రిపూట జోరుగా ఇసుక అక్రమ రవాణా
## పట్టించుకోని అధికారులు

పొతంగల్:నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండల కేంద్రంతో పాటు చుట్టుపక్క గ్రామాల్లో ఉన్న కొన్ని మంజీరా సరిహద్దు ప్రాంతంలో ఉన్న వాగుల నుంచి ప్రతిరోజు ఇసుక అక్రమంగా రవాణా అవుతున్నప్పటికీ వాటి విక్రయాలు రాత్రి పూట భారీగా జరుగుతున్నప్పటికీ వీటిపై దృష్టి పెట్టె నాదులు కరువయ్యారని ప్రజలు విమర్శలు చేస్తున్నట్టు వినిపిస్తున్నాయి





# పేకాట మట్కా ఆటలను నిర్వహించకుండా కట్టుదిట్టం
## పేకాట మట్కా రాయుళ్ల గుండెల్లో గుణపం దిగేలా కట్టుదిట్టమైన చర్యలు

V1 న్యూస్ బోధన్ : 11 /3 /2024

పేకాట మట్కా ఆటలను నిర్వహించకుండా కట్టుదిట్టం చేశారు పేకాట మట్కా రాయుళ్ల గుండెల్లో గుణపం దిగేలా కట్టుదిట్టమైన చర్యలు పేకాట మట్కా ఆడాలంటే తెలంగాణ సరిహద్దుతో పాటు నిజామాబాద్ జిల్లాల్లో దడ పుట్టిస్తుంది

దీంతో చేసేది ఏమీ లేక తెలంగాణ సరిహద్దు ప్రాంతం దాటి మహారాష్ట్రలో పేకా2ట మట్కా ఆటలు సురు చేసి తెలంగాణ పేకాట రాయలను తరలిస్తున్న వైనం

పేకాట మట్కా నిర్వహించే ఆటగాళ్లు మహారాష్ట్ర సరిహద్దు లో జోరుగా పేకాట మట్కా ఆటల నిర్వహణ తెలంగాణ సరిహద్దు నుంచి వెళ్లే పేకాట మట్కా రాయుళ్లు పలు దాబాల వద్ద వాహనాల నిలిపివేత....మహారాష్ట్రలో పేకాట మట్కా నిర్వాహకులకు భారీగా గిరాక్

తెలంగాణలో నిజాంబాద్ జిల్లాలో పేకాట మట్కా బంద్ చేశారు ఒకే అయితే ఇక్కడి నుంచి పేకాట మట్కా ఆట దారులు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఆడుతున్న వైనం

బోధన్ నిజామాబాదు జిల్లాల్లో పేకాట ఆట పై మట్కా ఆటలపై ఇతర ఆటలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం చారిత్రాత్మకమని పలువురు అధికారుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అయి-ంతేఅలాంటి ఆటలన్నీ బందైపోయాయి, ఏళ్ల నుంచి కొనసాగుతున్న ఈ ఆటలు బంద్ అవ్వడంతో ఎంతోమంది వివిధ ఆట రాయుళు పరేషాన్లు పడినట్టు, చేసేది ఏమీ లేక ఇక్కడ నిర్వహించే కొంతమంది పేకాట , మట్కా నిర్వాహకులు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లాతో పాటు ఇతర చోట్ల ఉన్న పేకాట మట్కా రాయుళ్లను మహారాష్ట్ర సరిద్దు ప్రాంతంలోకి చేరవేర్చి అక్కడ పేకాట మట్కా ఆటలు జోరుగా నిర్వహిస్తున్నారని అక్కడున్న పేకాట మటకరాయుళ్లకు భారీగా గిరాకీ తగులుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ఉదయాన్నే వాహనాలు తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని డాబా హొటల్లు ఇతర చోట్ల పార్కింగ్ చేసి, పేకాట రాయులు మట్కా రాయులు వారికి ప్రత్యేక వాహనాలు మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని ఆటల వద్దకు తీసుకువెళ్లి ఆటలు ఆడిపిస్తున్నారని, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోని నిజామాబాద్ జిల్లాలో ఈ విధమైన ఆటలు బంద్ అయినప్పటికీ ఇక్కడున్న పేకాట మట్కా రాయులు మాత్రం మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతానికి వెళ్లి ఆటలు ఆడుతున్నారని ఆరోపిస్తుంద్రు. తెలంగాణ ప్రాంతం నుంచి పేకాట, మట్కా రాయుళ్లు అక్కడికి వెళ్లి ఆటల్లో దునియా డబ్బులు పోగొట్టుకొని అవస్థల మధ్య తమ కుటుంబాలు రోడ్లకు తెచ్చుకుంటున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడున్న పేకాట మట్కా నిర్వాహకులు, అనగా గతంలో ఈ ఆటలు నిర్వహించిన వారు, మాత్రం మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని పేకాట మట్కా రాయులతో చేతులు కలిపి తెలంగాణ ప్రాంతంలో ఉన్న పేకాట మట్కా రాయుళ్లను మహారాష్ట్రకు తరలిస్తూ పేకాట మటక భారీగా ఆటలు కొనసాగిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు లేకపోలేదు. ఈ విధంగా మహారాష్ట్ర ప్రాంతంలో కొనసాగుతున్న ఆటలపై నిగా ఉంటుందా వేచి చూడాల్సిందని రెండు రాష్ట్రాల ప్రజలు ఎదురుచూస్తున్నట్టు



# ప్రారంభమైన
# పవిత్ర రంజాన్ మాసం

హైదరాబాద్:మార్చి 11

పవిత్ర మాసం రంజాన్ ప్రారంభాన్ని సూచించే నెలవంక. సౌదీ అరేబియాలో ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించిందని సౌదీ ప్రెస్ ఏజెన్సీ నివేదించింది.దుమ్ము, ధూళితో నిండిన వాతావరణంలో.. సౌదీ అరేబియాలోని వివిధ ప్రాంతాల్లోని ఖగోళ అబ్జర్వేటరీలు, పలు కమిటీలు నెలవంక కోసం వెతికాయి.ఈ ఆదివారం సాయంత్రం నెలవంక కనిపించడంతో మార్చి 11 నుండి సౌదీ అరేబియాలో రంజాన్ నెల మొదలైంది.ముస్లింలు ఉపవాసాలు మొదలు పెట్టారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ), ఖతార్ కూడా సోమవారం రంజాన్ 2024 మొదటి రోజు అని ప్రకటించాయి.ఇక భారతదేశంలో మార్చి 12 నుండి ఉపవాసాలను పాటిస్తారు.భారతదేశం, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో కూడా, పవిత్ర రంజాన్ మాసం మార్చి 12, మంగళ వారం నుండి ప్రారంభమవుతుంది. ఈ నెలలో, ముస్లిం లు తెల్లవారుజాము నుండి సాయంత్రం వరకు ఉపవా సం ఉంటారు.రంజాన్ సమయంలో ఉపవాసం ఉండటం ఇస్లాం ఐదు స్తంభాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ముస్లింలు 29 లేదా 30 ఉపవాసాలు పాటిస్తారా అనేది తిరిగి చంద్రుని దర్శనంపై ఆధారపడి ఉంటుంది.ఇది నెల ప్రారంభం, ముగిం పును నిర్ణయించడంలో కీల కమైనది. రంజాన్ మాసం ముగిసిన తరువాత ముస్లిం లు ఈద్-ఉల్-ఫితర్ జరుపు కుంటారు...



### యాదాద్రి,లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న
## సీఎంరేవంత్ రెడ్డి దంపతులు

యాదాద్రి జిల్లా: మార్చి 11 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు యాదగిరిగుట్ట, భద్రా ద్రిలో పర్యటించారు. ముం దుగా ఆయన యాదాద్రిలో నేటి నుంచి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.. ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మినరసింహ స్వామిని దర్శించు కున్నారు. యాదాద్రికి చేరుకున్న సీఎంకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు, మంత్రుల బృందం పాల్గొ న్నారు.పట్టువస్త్రాలు సమర్పించిన రేవంత్%ా %వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలి రోజు ప్రభుత్వం తరుపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను ముఖ్యమంత్రి రేవంత్ సమర్పించారు.సీఎం వెంట డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. అలాగే ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేముల వీరేశం, బీఎల్ఆర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్య సేవలో.. యాదాద్రి నుంచి నేరుగా హెలికాప్టర్ లో సిఎం భద్రా చలం చేరుకున్నారు. అనం తరం శ్రీ సీతారామచంద్ర స్వామిని రేవంత్ దంపతులు దర్శించుకున్నారు.రామాలయానికి చేరుకున్న సీఎం రేవంత్ దంపతులకు దేవస్థానం అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాద లతో స్వాగతం పలికారు. అనంతరం సీతారామచంద్ర స్వామి వారిని ముఖ్యమంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఉపాలయం లక్ష్మీ తాయారు అమ్మ వారి ఆలయంలో రేవంత్ దంపతులకు వేద ఆశీర్వాదం అందించారు. ముఖ్యమంత్రి వెంట డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల పొంగులేటి, కొండా సురేఖ, సీతక్క ఉన్నారు...




## దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా మహిళా లోకం ఉద్యమించిన రోజు

నిజామాబాద్ జిల్లా మోస్రా మండలం చింతకుంట గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం (%ూఔ% ) బోధన్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు వి. గోదావరి మాట్లాడుతూ ఈ దినాన్ని కొందరు మహిళలు వేడుకలు, ఉత్సాహలుగా జరుపుకుంటున్నారని అది కాదని ఇది శ్రామిక




మహిళల పోరాట దినం అని పేర్కొన్నారు. ఈ బానిస బతుకులు వెట్టిచాకిరి ఇంకెన్నాళ్లని ప్రశ్నల గొడవలెత్తిన రోజు అని అమెరికా న్యూయార్క్ లోని పరిశ్రమలలో పనిచేసే మహిళా కార్మికులు పోరాడి హక్కులు సాధించుకున్న రోజని తెలియజేశారు. వారి పోరాట స్ఫూర్తితో నేడు మన దేశంలో మోడీ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమానికి అంగలి పద్మ అధ్యక్షత వహించగా పి ఓ డబ్ల్యు బోధన్ పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, జిల్లా నాయకురాలు నర్సక్క, బిపాషా బేగం , తాజా మాజీ సర్పంచ్ విమల, తెలంగాణ ప్రతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యూ ) జిల్లా ఉపాధ్యక్షులు బి.మల్లేష్, కారా□నా కమిషన్ గారు శ్రీను మరియు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు



## 40 అడుగుల బోరు బావిలో పడిపోయిన బాలిక:

న్యూ ఢిల్లీ :మార్చి 10 ఢిల్లీలోని కేశోపూర్ మండి సమీపంలో ఓ బాలిక 40 అడుగుల లోతున్న బోరు బావిలో పడిపోయింది. బాలిక బోరుబావిలో పడిపోవడంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేగింది. దీంతో వెంటనే పోలీసులు, ఎన్ డిఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖకు సమాచారం అందిం చారు.సంఘటనా స్థలానికి చేరుకుని బాలికను రక్షిం చేందుకు చర్యలు చేప ట్టారు.

బోర్‌వెల్‌కు సమాంతరంగా మరో బోరుబావి తవ్వేం దుకు ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సన్నాహాలు చేస్తోంది.బోర్‌వెల్ లోతు 40బావి దిగువన ఉన్న బాలికను బయటకు తీయడం చాలా కష్టం.. కొత్త బోరుబావిని తవ్వేందుకు ఎన్‌డిఆర్ఎఫ్ బృందానికి చాలా సమయం పట్టే అవకాశం ఉంది..బోర్‌వెల్ దగ్గర జెసిబితో దాదాపు 50 అడుగుల మేర తవ్వారు.. ఆ తర్వాత వారు పైపును త్రవ్వి బావి నుండి బయటకు తీస్తారు.